అనుదినం... జనస్వరం
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
08 పేజీలు | సోమవారం 01 మే 2023 | www.navatelangana.com

మిల్లర్ల రాజ్యం

- తరుగుకు ఓకే అంటేనే ఎగుమతి, దిగుమతి
- చిన్న కోరుకొండలో 13 వేల
- బస్తాలు ఒకే రోజు కాంటా
- నేటికీ ఎగుమతి లేదు
- సొసైటీ చైర్మన్‌పై రైతులు ఆగ్రహం

2లో...

'అడ్డ'గోలు దోపిడీ..!



- అసంఘటిత కార్మికుల తీరని వెతలు
- అమలు కాని 8 గంటల పనివిధానం
- శ్రమదోపిడీకి గురవుతున్న శ్రామికులు
- నేడు ప్రపంచ శ్రామిక దినోత్సవం- 'మేడే'

3లో...

'అడ్డ'గోలు దోపిడీ..!



- అసంఘటిత కార్మికుల తీరని వెతలు
- అమలు కాని 8 గంటల పనివిధానం
- శ్రమదోపిడీకి గురవుతున్న శ్రామికులు
- పేరుకే లేబర్ శ్రామిక్ కార్డులు
- 'కోడ్'ల పేరుతో కార్మికహక్కులు కాలరాసే యత్నం
- నేడు ప్రపంచ శ్రామిక దినోత్సవం- 'మేడే'

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

కార్మికులు, అసంఘటిత కార్మికుల వెతలు అన్నీఇన్నీ కావు. అడుగడుగునా శ్రమ దోపిడీ...అమలుకాని 8 గంటల పని విధానం...అరకొర వేతనం...అత్తెసరు కూలీ...ఉద్యోగ భద్రత లేక...'ఉపాధి' కరువై దినదిన గండంలా శ్రామికులు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతం. ఇవి చాలదన్నట్లు యాజమాన్యాలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక కోడ్‌లను తెచ్చి శ్రామిక హక్కులను పూర్తిగా హరించివేయాలనే కుట్రపూరిత వైఖరితో వ్యవహరిస్తోంది. పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణ కోసం.. కారల్‌మార్క్స్ చెప్పినట్లు మరో పోరాటం చేయడమే శరణ్యం... "పోరాడితే పోయేదేం లేదు..బానిస సంకెళ్లు తప్ప"..అని గుర్తెరిగి 'మేడే' స్ఫూర్తిని చాటిచెబుతూ 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం...



– 'అడ్డ'గోలు బతుకులు...

పొద్దు పొడవకముందే లేచి... చద్ది చంకనెట్టుకుని... 50 కి.మీ దూరం పయనించి...ఖమ్మం నగరంలోని అడ్డాల మీదకు చేరే కూలీల వెనుక కన్నీటి వ్యథలున్నాయి. 6 గంటలకే అడ్డామీద నిల్చుంటే ఒక్కో రోజు 10 గంటల వరకూ పనిదొరక్క... తెచ్చిన చద్ది కూడా సహించక..గుండె నిండా బాధతో... వట్టి చేతులతో ఇళ్లకు వెళ్తున్నారు. రానుపోను రూ.100 రవాణాచార్జీలు అవుతున్నాయి. ఖమ్మంలో 100 నుంచి 2,000 వరకు కూలీలు ఉండే అడ్డాలు 30 వరకు ఉన్నాయి. వీటిలో ఎన్టీఆర్ సర్కిల్, గాంధీచౌక్, జడ్పీసెంటర్, ప్రభాత్ టాకీస్, ముత్యాలమ్మగుడి సెంటర్, ప్రకాశ్‌నగర్... తదితర అడ్డాల్లో వెయ్యి మందికి పైగా కూలీలు ప్రతినిత్యం ఉంటారు. నిత్యం 20వేల మంది వరకూ అడ్డాకూలీలుగా బతుకు వెళ్లదీస్తున్నారు. అత్యధికులు భవన నిర్మాణ పనులపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి పని కల్పించే పేరుతో కొందరు బ్రోకర్లు దోపిడీకి పాల్పడుతున్నారు. ఒక్కో ట్రిప్పుకు రూ.50 నుంచి రూ.200 వరకూ దండుకుంటున్నారు. ఇన్ని బాధలు భరించినా నెలలో పదిరోజుల లోపే పనిదొరుకుతోందని అడ్డా శ్రామికులు వాపోతున్నారు. ఏళ్ల తరబడి అడ్డాల మీద ఉంటున్న వీరిలో అత్యధికులకు లేబర్ శ్రామిక్ కార్డులు కానీ, ఉపాధి హామీ జాబ్ కార్డులు కాని లేకపోవడం గమనార్హం. ఒకే అడ్డామీద నుంచి పది, ఇరువై సంవత్సరాలుగా పనులకు వెళ్తున్నవారూ ఉన్నారు. రోజు కూలీ రూ.50, రూ.2 ఆటో, బస్సు చార్జి ఉన్నప్పటి నుంచి ఇదే కూలి పనులు చేస్తున్నారు. పొట్టబట్ట తప్ప మరొకటి లేకుండా కుటుంబాలను వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం రోజువారీ కూలిరూ.600 వరకు లభిస్తోంది. కానీ ఎక్కువ మందికి పని దొరకడం లేదు. వయోభారం, రోగాలు రొప్పులతో అలమటించే వారు అనేకులూ ఇక్కడ బతుకు వేట సాగిస్తున్నారు. పొట్టచేత పట్టుకు వచ్చిన కూలీల పొట్టకొట్టే బ్రోకర్లు కూడా ఇక్కడే తయారయ్యారు.

- ఒక్కోసారి పనిలేక...దోపిడీ ఎదుర్కోలేక...

ఒక్కోసారి పనిలేక...దోపిడీ ఎదుర్కోలేక శ్రామికులు వేదనాభరిత జీవితాన్ని సాగిస్తున్నారు. పట్టణంలో రూ.600 చొప్పున కూలి లభిస్తుందని వస్తున్నారు. కానీ సగం మంది నెలలో పది, ఇరవై రోజులు పనిలేని కారణంగా చార్జీలు కోల్పోయి ఇళ్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే బ్రోకర్లు పనిచూపిస్తామనే పేరుతో దండుకుంటున్నారు. 70 సంచుల ఇసుక (ఒక ట్రిప్పు) సింగిల్ స్టేర్ మీదకు మోస్తే రోజు వారీ కూలి రూ.వెయ్యి చెల్లించాలి. రెండో స్టేర్ మీదకు మోస్తే రూ.200 అదనంగా అంటే రూ.1200 చెల్లిస్తున్నారు. ఇలా ఎన్ని స్టేర్ల మీదకు మోసినా స్టేర్‌కు రూ.200 చొప్పున కూలి చెల్లిస్తున్నారు. ఇక్కడ ఓవైపు శ్రమ దోపిడీ జరుగుతుంటే మరోవైపు బ్రోకర్లు ట్రిప్పుకు రూ.200 చొప్పున కూలీల నుంచి దండుకుంటున్నారు. కంకర పనికి రూ.700 అయితే కూలీలకు రూ.600 ఇస్తున్నారు. మరోవైపు బిల్డర్లు సాయంత్రం 6 గంటల వరకు కూడా పని చేయిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని కూలీలు వాపోతున్నారు.

- ఉపాధిహామీ పనులు కరువై...

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనుల్లో కేంద్రం కోత పెట్టింది. ఉదయం, సాయంత్రం హాజరుతో అనేక మంది ఈ పనులకు దూరమవుతున్నారు. ఏటేటా ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు తగ్గిస్తోంది. తెల్ల రేషన్‌కార్డు ఉన్న ఒక్కో కుటుంబానికి వంద రోజుల పని చూపించాల్సిన ప్రభుత్వం అరకొర పనిదినాలనే కల్పిస్తుంది. కుటుంబానికి ఐదారు రోజుల పనిదినాలు కూడా కల్పించని కారణంగా అనేక మంది అడ్డాకూలీలుగా బతుకు సాగించాల్సి వస్తోంది. కుటుంబంలో తల్లిదండ్రులు ఉపాధిహామీ పనులకు వెళ్తే పిల్లలు అడ్డామీదకు రావాల్సి వస్తోంది.

- ఊళ్లో పనిలేక అడ్డాకూలీగా మారా..

రాములమ్మ, రామనర్సయ్యనగర్, కొణిజర్ల మండలం

ముసలాయన కళ్లు కనిపించట్లేదు. ఆపరేషన్ చేయించా. ఊళ్లో పనిలేదు. వ్యవసాయ పనులు దొరకట్లే...ఉపాధి పనులు ఇవ్వట్లే. 60 ఏళ్లు వచ్చినా పనిచేయక తప్పట్లే. మాలు, ఇసుక, సిమెంట్, కంకర...ఏ పనంటే ఆ పనిచేయాలి. ఇక్కడ బ్రోకర్లు దోపిడీ చేస్తున్నా పనుల కోసం భరించక తప్పట్లే.

మేడే వారోత్సవాలు

● నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం)

ఖమ్మం జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ప్రపంచ శ్రామిక దినోత్సవ వేడుకలను ఒకరోజుకు మాత్రమే పరిమితం చేయకుండా ప్రత్యామ్నాయ కార్మిక సంస్కృతిని ప్రోత్సహించేలా వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. సోమవారం మేడే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మేడే ఆవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చైతన్యం నింపాలన్నారు. పెట్టుబడిదారులు, యాజమాన్యాలకు అనుగుణంగా కార్మిక హక్కులను కాలరాసేందుకు లేబర్ కోడ్‌లను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. 8 గంటల బదులు 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు కుట్రపూనుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెంచి ప్రజలపై ఏరకంగా భారాలు వేస్తుందో వివరించాలన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా



పాటలు, అభ్యుదయ రచనలు, కళారూపాలతో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. మహిళలు, కూలీలు, రైతులు, విద్యార్థులు...ఇలా రోజుకోవర్గాన్ని ఈ వేడుకల్లో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

వ్యవసాయ కార్మిక సంఘం

వైరా పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు

నవతెలంగాణ-వైరాటౌన్

మే డే కార్మికులు ఐక్యతతో పోరాడి సాధించుకున్న విజయం, పని గంటలు తగ్గించాలని కార్మికులు చేసిన పోరాటం ఫలితంగా కార్మికులు, కర్షకులు శ్రమ జీవులకు పలు హక్కులు లభించాయి. మే డే ప్రపంచ కార్మికుల పండగ రోజు, యజమానుల బానిసత్వం నుండి విముక్తి పొంది స్వేచ్ఛగా హక్కులను పొందిన రోజు. మే డే స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉన్నది.

మేడే మేడే మేడే.

పల్లవి.శ్రమజీవుల ప్రస్థానంలో.....
ఘనమైన పండుగ నేడే
చికాగోలో చిందిన రక్తం
కలిగించిన స్ఫూర్తి నేడే
మేడే మేడే మేడే.....
చరణం.భూగర్భం లోతుల్లో
బ్రతుకు పోరు సమరంలో
ఆకాశపు హర్మ్యాలలో
ఆశల తొలి పొద్దులలో
వెలుగులకై పరుగులలో
ప్రగతి చక్ర మలుపులలో
మోగింది గుండెనాదమై
మెరిసింది చెమట తలమై......!!శ్రమ!!
చరణం.ప్రతిపనిలో ఉన్నది మనమే
పెట్టుబడికి ఫలాల వనమై
రేయి పగలు అసలే లేదు
లాభాలకు జాలే లేదు
కళలు రాలు చంద్రులమై
అలుపెరుగని సూర్యులమై
ఖార్ఖాన కొలువుల్లో
కుములు కలల
కలతలము.....!!శ్రమజీవి!!
చరణం. శ్రమజీవన లోకానికి
గురుతఐనది మనమే లే
మెతుకు పంచుదాతలు గా
జగతి ఇరుసు మనమేలే...
ఆశల దేహపు జీవన స్వరమై
పలికేది మనమే లే
దోపిడీ శక్తుల గుండెలపై
పిడుగుపాటు మనమే లే....
ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్
సాహితీ కుటీరం
కాచిరాజు గూడెం ఖమ్మం రూరల్,
ఖమ్మం 9959852154.

శ్రీశ్రీ అంటే ఒక వ్యక్తి కాదు సామూహిక శక్తి

- శ్రీ శ్రీ కవిత ఆలోచన నేటి యువతకు ఆదర్శం కావాలి
- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

నవతెలంగాణ-ఖమ్మం



శ్రీశ్రీ గా పిలవబడే శ్రీరంగం శ్రీనివాసరావు అంటే ఒక వ్యక్తి కాదని, సామూహిక శక్తి అని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ 113వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీను అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ నాటికి నేటికి శ్రీ శ్రీ కవితలు యువతను ఉత్తేజపరుస్తున్నాయని, సమాజం పట్ల విప్లవం పట్ల ఆయన రాసిన కవితలు ఎప్పటికీ ఆదర్శం అని ఆయన గుర్తు చేశారు. సాంప్రదాయ కవిత్వం నుంచి, బావ కవిత్వం నుంచి అభ్యుదయ కవిత్వం వైపుకు శ్రీ శ్రీ తీసుకువచ్చారని, పిల్లలకు సంబంధించిన యువతకు సంబంధించిన, కార్మిక కర్షకులు సంబంధించిన అనేక కవితలు నాడు, నేడు ఎప్పటికీ ఉత్తేజ పరుస్తాయని అని అన్నారు. శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆలోచనలు ముందు తీసుకుపోవాలని నేటి యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు, బాధ శభాష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నవీన్ రెడ్డి, సునీల్, రామకృష్ణ, శ్యాం కుమార్, సాయి రాజేష్, పెద్దలు గణపతి, పుల్లయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాలకు స్థలాలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలి

తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముదాం శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఖమ్మం



తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులకు ఖమ్మం జిల్లా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్యల్లో అడ్డాలకు స్థలాలు, మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం లేక పోలీసు వారి వేధింపులు భరించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములు కొన్ని సంవత్సరాల కొలది పెండింగ్ పెడుతున్నారు. అధికారులు మాత్రం నిధులను స్వాహా చేస్తున్నారు. కార్మికులకు ఇచ్చే దగ్గరికి వచ్చేసరికి అనేక కొర్రీలు పెడుతున్నారని, భవన నిర్మాణ కార్మికులందరికీ ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కార్మికుల పిల్లలకు చదువులకు స్కాలర్షిప్ష ఇవ్వాలని, వలస కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల ముందున్నాయని, అలాగే 60 సంవత్సరాలు నిండిన వారికి వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రధానమైనటువంటి డిమాండ్ వేలకోట్ల నిధులు ఉన్నప్పటికీ అవి కార్మికులకు ఉపయోగించడంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహిస్తుందని, కార్మికులకు ప్రమాద ప్రమాద మరణానికి ఇచ్చే ఆరు లక్షలను పది లక్షల రూపాయలు చేయాలని, సాధారణ మరణానికి ఇచ్చే లక్ష రూపాయలను ఐదు లక్షల రూపాయలు చేయాలని, కానుకులకు ఇచ్చే 30 వేల రూపాయలను ఒక లక్ష రూపాయలు చేయాలని, వివాహ కానుకను కూడా 30వేల నుంచి లక్ష రూపాయలకు పెంచాలని, మోటార్ సైకిళ్ళు ఇవ్వాలని, అలాగే ముడి సరుకులు అయినటువంటి స్టీలు సిమెంటు ఇసుక ధరలను కూడా కంట్రోల్ లో ఉంచాలని డిమాండ్ చేశారు.

మిల్లర్ల రాజ్యం

అరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి ధాన్యం పండిస్తే అమ్మటానికి వచ్చేసరికి మిల్లర్ల దయాదాక్షణ్యాలతో వారు చెప్పిన తరుగుకు ఒప్పుకుంటేనే మిల్లుల్లో దిగుమతి చేసుకుంటున్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన మిల్లర్లు పెడచెవిని పెట్టి తమదే ఇష్టరాజ్యం అంటున్నారు. ఇది రబీ వరి సాగు రైతు దీనగాథ.

నవతెలంగాణ-కల్లూరు

- తరుగుకు ఓకే అంటేనే ఎగుమతి, దిగుమతి
- చిన్న కోరుకొండలో 13 వేల
- బస్తాలు ఒకే రోజు కాంటా
- నేటికీ ఎగుమతి లేదు
- సొసైటీ చైర్మన్‌పై రైతులు ఆగ్రహం

తరుగు పేరుతో ఏడు కేజీలు దోపిడీ

రబీలో సాగు చేసి వరి ధాన్యం పండిస్తే రైతు ఆశించిన దిగుబడి రావటంతో తమ కష్టాలు కొన్ని అయినా తీరతాయని ఆశపడ్డారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. గన్ని సంచులు పంపించారు. కాటాలు ఏర్పాటు చేశారు. అధికారులు మిల్లరులతో మాట్లాడారు. స్వవ్యంగానే ఉంది. ఇక ధాన్యం అమ్ముకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవని రైతుల ఆశపడ్డారు. కానీ మిల్లర్లు మాత్రం మేము ధాన్యం తీసుకోము, మా దగ్గర ఖాళీ స్థలం లేదు. బియ్యం కంటే నూకే ఎక్కువ అవుతుంది. ధాన్యం దించుకోలేమంటూ మిల్లర్ల సంఘం స్పష్టం చేసింది. అధికారులు పట్టుబట్టి ధాన్యం కాటా లేసి మిల్లర్ల తరలించారు. కానీ ధాన్యంలో తాలు ఎక్కువ ఉంది. నూక ఎక్కువ అవుతుంది. క్వింటాకు 5 నుండి 7 కేజీల వరకు తగురు ఇస్తేనే దించుకుంటామంటూ రైతులను బెదిరిస్తున్నారు. మిల్లు దాకా తీసుకువెళ్లి వెనక్కి తీసుకు రాలేక మిల్లర్లు చెప్పిన దానికి తలొగ్గి ధాన్యం మిల్లర్లకి ఇచ్చేసి వెను తిరుగుతున్నారు. కొంతమంది మిల్లర్లు మరొక అడుగు ముందుకేసి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నలిచి చూసి ఇన్ని కేజీలు తరుగైతే తీసుకుంటామంటూ లేకపోతే తాలుంది తేముంది బాగా ఎండిపోయి నూకతుంది.. అంటూ కొర్రీలు పెడుతున్నారు. ధాన్యం అమ్ముకోవాలంటే మిల్లర్ల దయాదాక్షణ్యాలతో వారి ఇష్టారాజ్యంగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులు కూడా మీరే రైతులతో మాట్లాడకొండి అంటూ రైతులకు ఉచిత సలహాలు ఇస్తూ చేతులెత్తేస్తున్నారు. అలా తరుగు ఇచ్చిన వారి ధాన్యాన్ని మాత్రమే మిల్లర్లు కొంటున్నారు. అధికారుల బలవంతంగా కాటా వేసి లారీలతో మిల్లులకి రవాణా చేస్తే వారు దించుకోకుండా రోజుల తరబడి మిల్లర్ల వద్ద లారీలు ట్రాక్టర్లు నిలిచిపోతే కిరాయి ఎక్కువైపోయి తప్పుని సరి పరిస్థితుల్లో మిల్లర్లు అడిగినదానికి తరుగు ఇచ్చి చేతులు దులుపుకో వలసిన పరిస్థితి వస్తుందని అలాంటప్పుడు ఈ కొనుగోలు కేంద్రాలు ఎందుకు అంటూ ఆర్భాటాలు ఎందుకు అని రైతులను ప్రశ్నిస్తున్నారు.



హడావుడిగా ఒక్కరోజే 13 వేలు క్వింటాలు కాటా

మండల పరిధిలోని చిన్న కోరుకొండి సొసైటీ పరిధిలో ఈనెల 24వ తేదీన 8 కాటాలు ఎనిమిది ముఠాలు పెట్టి ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా దగ్గరుండి 13 వేల క్వింటాలు కాటాలు వేయించారు. నేటి వరకు ఒక లారీ కూడా రవాణా చేయడానికి రాకపోవడంతో సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎవరు పట్టించుకోవటం లేదని రైతులు తన ఇంటి మీదకు వచ్చి ఆందోళన చేస్తున్నారని నవతెలంగాణ ముందు వాపోయారు. రైతులు కాటాలు వేసిన సంచులపై పట్టాలు కప్పి వర్షం వస్తే నీరు కిందకు పోకుండా ఉండేందుకు మట్టి కట్టలేసుకుని జాగ్రత్త చేస్తున్నారు. రబీలో వరి సాగుచేసిన రైతులు బాధలు వర్ణతీతంగా మారాయి.



నిత్యం వెట్టి చాకిరీ



ఉద్యోగ భద్రత కోసం రోడ్డెక్కిన పంచాయతీ కార్యదర్శులు

- పంచాయతీలలో స్తంభించిన పరిపాలన
- ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం

నవతెలంగాణ - బోనకల్

చాలీచాలని జీతాలు, వెట్టి చాకిరీతో నిత్యం నరకయాతనతో కాలం గడుపుతున్నామని జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల మాటలలోనే.... గ్రామాలలో ఎక్కువ భాగం చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పెంట కుప్పలు, గడ్డివాములు, ఫలితంగా దోమలు, ఈగలు, నిరుపయోగంగా ఉన్న బావులు తదితర సమస్యలతో చిన్నా భిన్నంగా ఉండేవి. ఇవన్నీ 2019 సంవత్సరానికి ముందు మాటలు. 2019 తర్వాత గ్రామాల రూపురేఖలు తమ రాకతో చాలావరకు మారిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 9,355 మందిని కొత్తగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేశారు. దీంతో తాము ఎంతో సంతోషపడ్డాము. 12 ఏప్రిల్ 2019 న రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరూ తమకు కేటాయించిన గ్రామాల్లో విధులలో చేరారు. 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం ప్రస్తుతం ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామాలలో 12,751 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ప్రభుత్వం తమను నియమించేటప్పుడు ప్రొబేషన్ కాల పరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని ఈ 3 సంవత్సరాల కాలంలో నెలకు జీతం రూ.15 వేలు చెల్లిస్తామని ప్రకటించింది. ఆ తర్వాత గ్రేడ్ - 4 గుర్తిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూడు సంవత్సరాల కాల పరిమితి పూర్తయిన తర్వాత జీవో 26ను తీసుకువచ్చి అదనంగా ఒక సంవత్సరం కాలం పెంచి నెల జీతం రూ.28,719లకు పెంచింది. ఈ కాల పరిమితి కూడా (4 సంవత్సరాలు) 11 ఏప్రిల్ 2023 తో ముగిసింది. కానీ ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన కనిపించడం లేదు. ప్రభుత్వాన్ని కలిసి తమ సమస్యను వివరించిన పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వం మాత్రం తమకు ఉద్యోగ భద్రత కల్పించకపోగా అనేక రకాలుగా వేధింపులకు గురిచేస్తుంది. ఏమీ పని చేయటం లేదని మెమోలు ఇస్తాం, షోకాజులు ఇస్తాం, సస్పెండ్ చేస్తాం, టర్మినేట్ చేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2019లో ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన మొట్టమొదటి పల్లె ప్రగతిలో 30 రోజులపాటు పల్లె ప్రగతి పనులు చేసింది ఎవరు. ఈ 30 రోజులపాటు తాము చెత్తాచెదారం, శానిటేషన్, బోరు బావులు ముసివేత, చెట్లు ఇవన్నీ చేసింది మేము కాదా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.15వేల జీతంతో తమ కుటుంబం ఎలా జీవనం సాగించాలని మనోవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమపై బలవంతంగా పనులు చేపిస్తున్న కారణంగా పని ఒత్తిడితో నేటి వరకు 40 మంది పంచాయతీ కార్యదర్శులు మృతి చెందారని తెలిపారు. కొన్ని వేల మందికి మెమొలు, షోకాజ్ నోటీసులు, సస్పెన్షన్లు, టర్మినేట్లు చేశారు. పది రోజులు పాటు డంపింగ్ యార్డులు కట్టించామన్నారు. చాలామంది కార్యదర్శులు ఈ పని ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ సమయంలో జాతీయ ఉపాధి హామీ చట్టంలో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి ఆ బాధ్యతలను కార్యదర్శులకు అప్పగించింది. ఈ పనులతో తాము మరింత క్షోభకు గురయ్యామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, హరితహారం ఈ విధంగా అనేక కార్యక్రమాలలో రాత్రి పగలు పనిచేసినా తమ బతుకులలో మార్పు లేదన్నారు. 2020లో కరోనా విజృంభన సమయంలో పగలు, రాత్రి అని లేకుండా ప్రజల ప్రాణాల కోసం నిరంతరాయం విధులు నిర్వహించామన్నారు. పంచాయతీ పనులు, ఉపాధి హామీ పనులు, ఇరిగేషన్ పనులు, రెవెన్యూ పనులు ఇవి కాక మరో 17 పనులు తమ చేత రాష్ట్ర ప్రభుత్వం పెట్టి చాకిరి చేయించుకుంటుందని, అదేమిటి అని ప్రశ్నిస్తే తమని తీవ్ర మానసిక వేధింపులకు ప్రభుత్వం గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమకు చాలీచాలని జీతాలు ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకోవటం మానుకోవాలని వారు కోరారు. తమన వెంటనే పర్మినెంట్ చేయాలని, మధ్యలో ఔట్సోర్సింగ్ పేరుతో తీసుకొన్న పంచాయతీ కార్యదర్శులను కూడా గుర్తించాలని సమ్మెబాట పట్టారు.

గ్రామ కార్యదర్శులు ఉదయం 7 గంటలకే విధులకు హాజరు కావాలి

ఉదయం 7 గంటలకే విధులకు హాజరు కావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు ఇటీవల జారీ చేసింది. వేసవి దృష్ట్యా పారిశుద్ధ్య, అభివృద్ధి పనుల నిర్వహణ, తనిఖీ కోసం ఈ ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొంది. గతంలో కార్యదర్శులు ఉదయం 9 గంటలకు విధులకు హాజరయ్యేవారు. తాజాగా ఉదయం పూట పనివేళలను పెంచినా సాయంత్రం వరకు విధుల్లో కొనసాగాల్సి ఉంటుంది. ఇకపై ఉదయం ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య వారు పంచాయతీ కార్యాలయం చేరుకొని రోజువారీ పారిశుద్ధ్య నివేదిక (డీఎస్ఆర్) యాప్‌లో తమ స్వీయచిత్రాన్ని తీసి పంపించాలి. తర్వాత గ్రామ పంచాయతీలో రోడ్లపై వ్యర్థాలు, మురుగు కాల్వలు, నీటి ట్యాంకులు, పల్లె ప్రకృతివనాలు వీధిదీపాల వద్దకు వెళ్లి అయా చోట్ల ఫొటోలు తీసి పంపించాలి. ఆ తర్వాత ఆయా పనులను మల్టీపర్పస్ కార్మికులతో చేయించి, ట్రాక్టర్ ట్రాలీ ద్వారా వ్యర్థాలను తరలించే ఫొటోలను కూడా తీసి గంటగంటకూ పంపించాలి. వీధిదీపాలు ఎన్ని వెలుగుతున్నాయి, ఎన్ని వెలగడం లేదు? అనే సమాచారం తెలపాలి. అన్ని వివరాలుంటేనే ఆ రోజు హాజరును నమోదు చేస్తామని పేర్కొంది. కొంత మంది యాప్‌లో తప్పుడు సమాచారం ఇస్తున్నందున ఆయా కార్యదర్శులకు వీడియోకాల్ చేసి తనిఖీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించింది.

పనివేళల నిర్ధారణ ఎప్పుడు ?

రాష్ట్రంలో 9,533 మంది గ్రామ కార్యదర్శులున్నారు. వీరిలో ఎనిమిది వేల మంది వరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కాగా.. మిగిలిన వారు పొరుగుసేవల కార్యదర్శులు. ఇప్పటివరకు పనివేళలు నిర్ధారణ కాలేదు. దాదాపు మూడు వేల మంది రెండేసి గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులుగా విధులు చేయాల్సి వస్తోంది. తాజా ఉత్తర్వుల ప్రకారం యాప్‌లో ఒకేసారి రెండు చోట్ల ఫొటోలు దిగి నమోదు చేయడం ఎలా? అని వారు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ప్రక్రియ, పూర్తిస్థాయి వేతనాల చెల్లింపుల సమస్యలూ అపరిష్కృతంగా ఉన్నాయని కార్యదర్శులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



కార్మికుల హక్కుల కోసం సీఐటీయు నిరంతరం పోరాటం

వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు

నవతెలంగాణ-వైరాటౌన్

కార్మికుల హక్కుల కోసం సీఐటీయు నిరంతరం పోరాడుతుందని సిఐటియు వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు అన్నారు. మే డే సందర్భంగా అనుమోలు రామారావు మాట్లాడుతూ చికాగో నగరంలో ఎందరో కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రజెండా మే డేకు ప్రతిరూపమని, కార్మికులు పోరాడి సాధించుకున్న మే డేను నేటి పాలకులు లేకుండా చేయుటకు ప్రయత్నం చేస్తున్నారని, ఎందరో కార్మికుల త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని నేడు బీజేపీ ప్రభుత్వం 12 గంటలకు పెంచిందని అన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కును లేకుండా చేసిందని, 42 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను హరించి వేస్తుంది. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ తదితర రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటీయు ఆద్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తున్నామని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగే 137వ మే డే వారోత్సవాలను విజయవంతం చేయండి.

మేడే అమరవీరుల స్ఫూర్తి తో భవిష్యత్ పోరాటాలకు శ్రీకారం చుట్టాలి

- జిల్లా కార్మిక వర్గానికి మే డే శుభాకాంక్షలు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజె.రమేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

కార్మిక హక్కులపై రోజు రోజుకు దాడి మరింతగా తీవ్రతరం అవుతుంది. కార్మిక హక్కుల పరి రక్షణ కోసం, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు కోసం, 8 గంటల పని దినం అమలు కోసం, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు కోసం, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక హక్కుల పరి రక్షణ కోసం 137 వ మేడే సందర్భంగా మేడే అమరవీరుల స్ఫూర్తి తో భవిష్యత్ పోరాటాలకు శ్రీకారం చుట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజె.రమేష్ పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా కార్మిక వర్గానికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సుమారు 3.5 లక్షల మంది కార్మికులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేస్తున్నారు. సంఘటిత రంగంలో మాత్రమే కొద్ది మేరకు చట్టాలు అమలవుతున్నాయి తప్పా, అసంఘటిత రంగంలో, ప్రైవేట్ రంగంలో ఎక్కడా కనీస వేతనం అమలు కావడంలేదు. పని గంటలు పేరుకు 8



గంటలు ఉన్నా, అనధికారికంగా 10 గంటల పాటు పని చేస్తున్నారు. రూ.3 వేల నుండి రూ.8 వేల వరకు నామ మాత్రపు వేతనాలు పొందుతున్నారు. నెలల వేతనాలు సక్రమంగా రాక నెలల తరబడి వేతనాలు పెండింగ్ ఉంటున్నాయి. సీఐటియూ చేసిన పోరాటం ఫలితంగా ఆ కార్మికులపై వేధింపులు కొంత మేరకు తగ్గాయి. అసంఘటిత రంగంలో కార్మికులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు సమస్య తీవ్రంగా ఉంది.

ప్రయివేటు సర్ఫేస్ మైనర్, డ్రిల్‌లను వెనక్కి పంపాలి

నవతెలంగాణ-మణుగూరు



పీకే ఓసిలో ఇటీవల సింగరేణి యాజమాన్యం ప్రవేశపెట్టిన ప్రయివేటు యంత్రాలను వెనక్కి పంపాలని డిమాండ్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఓసి-4లో గత కొంత కాలం క్రితం ప్రైవేటు సర్ఫేస్ మైనర్‌ను, ఓసి-2లో ఇటీవల రెండు ట్రాక్ మౌంటెడ్ మల్టిబుల్ ప్రైవేట్ డ్రిల్స్ ఏరియా కార్మిక సంఘాలుగా దీన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అన్ని కంపెనీల మిషన్లను నడపగల సమర్థవంతమైన వృత్తి నైపుణ్యత గల ఆపరేటర్లు ఉన్నారన్నారు. అన్ని రకాల భారీ భూ చరిత యంత్రాలను మరమ్మత్తులు చేయగలిగిన టెక్నీషియన్స్, పర్యవేక్షించగల సూపర్వైజర్ స్టాఫ్ యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోగలిగే మేధో సంపత్తి పీకే ఓసికి సొంతమని సొంతమన్నారు. యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్న మన్నారు. గనిగా నాణ్యత, రవాణా, పర్యావరణ పరిరక్షఏరియాలో ఇప్పటికే కొండాపురం భూగర్భగని ప్రైవేటీకరణ, ఓసి-4 బొగ్గు మట్టి వెలికితీత యావత్ ప్రైవేటీకరణ ప్రైవేట్ మొబైల్ క్రషర్స్ మణుగూరు ఏరియాకు ఎంతో భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్న తరుణంలో ఇలా ప్రైవేటీ కరణ కాంట్రాక్టీ కరణ చేసుకుంటూ పోతే ఎలా అని వారు యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కొత్త గనులు కేటాయింపు జరగని నేపథ్యంలో సింగరేణి భవిష్యత్తుపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని ఖండిస్తూ ఖండిస్తున్నామన్నారు. 2500 కోట్ల వార్షిక నికర లాభాలనర్జిస్తోందని అన్నారు అంతర్గతంగా ప్రైవేటీకరణ, కాంట్రాక్టీ కరణ చేసుకుంటూ పోతే సింగరేణి భవిష్యత్ పీకే ఓసి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయమై సింగరేణి యాజమాన్యం ఆలోచించాలని చక్కని పారిశ్రామిక సంబంధాలతో ప్రశాంతంగా నడుస్తున్న మణుగూరు ఏరియాలో పారిశ్రామిక అశాంతికి యాజమాన్యమే కారణం కాకూడదు అన్నారు. పీకే ఓసిలో సర్ఫేస్ మైనర్‌ను (ఓసి 4) ప్రైవేట్ డ్రిల్స్ (ఓసి-2)లను తిరిగి వెనక్కి పంపాలని ఇప్పటికే ప్రైవేటీకరించిన ఇతర విభాగాలలో కూడా సింగరేణి యంత్రాలచే మన కార్మికులతో నడిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మేడే బిక్ష కాదు...మా హక్కు

- చికాగో అమరవీరుల స్ఫూర్తితో మా హక్కులకై పోరాడుతాం
- సీఐటీయూ శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక

నవతెలంగాణ-భద్రాచలం టౌన్



ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల పై జరుగుతున్న దాడిని తిప్పి కొడతాం కార్మిక చట్టాల రక్షణకై ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాడుతాం ఇది నేటి కార్మికుల మాట. హిందువులకు సంక్రాంతి, ఉగాది. క్రైస్తవులకు క్రిస్టమస్. ముస్లిమ్స్‌కు రంజాన్ ఎలా పవిత్రమైన పండుగలుగా జరుపుకుంటున్నారో అలానే ప్రపంచ కార్మికులు మొత్తం మేడే పండుగను ఎర్రజెండా ఎగరవేస్తూ జరుపుకుంటున్నారు. ఇది ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల వచ్చినది కాదు. పోరాడి సాధించుకున్న రోజు అని సీఐటీయూ శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక అన్నారు. మేడే సందర్భంగా ఆమె మాట్లాడారు. 1886 అమెరికా నగరంలో హే మార్కెట్లో 12 గంటల పని దినానికి వ్యతిరేకంగా లక్షలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడి 8 మంది కార్మికులు ప్రాణాలర్పించి వేలాదిమంది కార్మికులు రక్తం చిందించిన రోజు అమరవీరుల రక్తంతో తడిచి ముద్దాడిన ఎర్రగుడ్డ ఈ మేడే కార్మిక జెండా. ఈ జెండా స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కార్మికుల పైన చేస్తున్న దాడిని తిప్పి కొడతాం. మా హక్కులు కాపాడుకుంటాం. ముఖ్యంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అనేక కార్మిక పోరాటాలలో మహిళా కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. అంగనవాడి మధ్యాహ్నం భోజనం వంటి రంగాలను స్వచ్ఛంద సంస్థలకు ప్రైవేటు వారికి అప్ప చెప్పడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు అండతో పోరాడి వెనక్కి తిప్పి కొట్టిన మహిళా కార్మికులు..స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న తమ శ్రమను ప్రభుత్వం దోచుకుంటుంది. దీనికి వ్యతిరేకంగా శ్రమక తగిన ఫలితం కావాలి కనీస వేతన చట్టం అమలు చేయాలని పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు ఆపాలని మహిళా కార్మిక రక్షణ చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ మధ్య కాలంలో శ్రామిక మహిళ పోరాటాలు దేశవ్యాప్తంగా పెరిగాయి చాలీచాలని వేతనాలు కుటుంబాలు ఆర్థిక సమస్యలు మహిళా కార్మికుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ కార్మిక చట్టాలు రద్దు చేస్తూ లేబర్ కోడ్స్ తీసుకురావడం మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ఉంది మేము మనుషులమే యంత్రాలము కాదు మా హక్కులకై పోరాడుతాం పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న శ్రీ శ్రీ స్ఫూర్తితో చికాకు అమరవీరుల స్ఫూర్తితో మా పోరాటాలు ఉధృతం చేస్తాం

ఓసీ టు ప్రయివేటీకరణ విరమించుకోవాలి

- ఏరియా హాస్పిటల్‌లో కార్పొరేట్ రాస్తున్న మందులు ఇవ్వాలి
- ఏరియాలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మణుగూరు



ఓసి టు ప్రయివేటీకరణ వెంటనే విరమించుకోవాలని సింగరేణి మణుగూరు ఏరియాలో దీర్ఘకాలిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ డిమాండ్ చేశారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం డైల్ టు యువర్ జీఎం ప్రోగ్రాంను ప్రారంభించాలన్నారు. ఏరియా హాస్పిటల్‌లో కార్పొరేటు హాస్పిటల్ రాస్తున్న మందులను ఇవ్వాలన్నారు. బిల్లులు కట్ చేయకుండా పూర్తిగా చెల్లించాలన్నారు. డివిజన్‌లో ఖాళీగా వున్న పోస్టులను పూర్తి చేయాలి లేదా యాక్టింగ్ అయినా చేయాలన్నారు. నాణ్యత లేని కట్టడాల వలన ఏరియా ఓపి స్టోర్‌లో ప్రహరీ గోడ, జేపీ హెచ్‌పీలో షెడ్ కూలి పోవడం జరిగిందన్నారు. దీని వలన సంస్థ నష్టం ఏర్పడుతుందన్నారు. పెను ప్రమాదం తప్పిందన్నారు. వాణ్యత లేని లైట్లు, పంపు మోటారు త్వరగా కాలిపోవడం వలన సంస్థ నష్టపోతుందన్నారు. కొంతమంది లాభ పడుతున్నారని అన్నారు. కాబట్టి అట్టి విషయాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. (అంబేద్కర్ పార్క్, స్విమ్మింగ్ పూల్) కాలనీలలో అంతర్గత రోడ్లు పూర్తిగా గుంటలమై పోయాయని అన్నారు. సంవత్సరాలు అయినా గాని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన రోడ్లు వేయాలన్నారు. క్వార్టర్స్ రిపేరు చేయమని ఎన్నోసార్లు కంప్లైంట్ చేసినా గాని, చేస్తామని చెప్పటమే గాని, చేసినా గాని కొన్ని రోజులు కూడా ఉండటం లేదన్నారు. వీటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. పీవీ కాలనీలలో విపరీతంగా గంజాయి అమ్మటం, తాగడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం ఒకే గమ్యం అంటున్న సింగరేణి యాజమాన్యం కొంత మందికి యూనిఫారం, మాస్, వాటర్ బాటిల్, రక్షణ పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ఇదంతా వివాదంగానే మిగిలి పోతుంది. అలా కాకుండా అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొండాపురంకు వెళ్ళే దారి (అండర్ బ్రిడ్జి) చాలా ప్రమాదకరంగా వున్నది. తగు చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టు నుండి దారి చాలా ఆధ్వాన్యంగా వున్నది. వర్షం వస్తే నీరు, మట్టి అక్కడ ఆగి ఉండటం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అందు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

సొసైటీ దినదినాభివృద్ధి చెందింది

- క్రెడిట్ సొసైటీ వైస్‌ప్రెసిడెంట్ సూరం ఐలయ్య

నవతెలంగాణ-కొత్తగూడెంటౌన్



కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సింగరేణి మేయిన్ స్టోర్స్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సూరం అయిలయ్య అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు మేడే శుభాకంక్షలు తెలిపారు. మేయిన్ స్టోర్స్ క్రెడిట్ సోసైటీ కార్మికుల ప్రోత్సాహంతో తినదినాభివృద్ధి చెందిందని చెప్పారు. 1995లో ప్రారంభమైన క్రెడిట్ సొసైటీకి 1997లో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో సిఐటియు అనుబంధ కార్మిక సంఘం పూర్తి స్థాయిలో గెలుపొందింది. ఆనాటి నుండి నేటి వరకు క్రెడిట్ సొసైటీ బాధ్యతలు నిర్విఘ్నంగా నిర్వహిస్తుంది. సింగరేణి కాలరీస్ మెన్స్ స్టోర్ క్రెడిట్ సొసైటీ కార్పోరేట్ పరిధిలో ఉన్నత విలువలతో సొసైటీ నిర్వహణ జరుగుతుందని, సోసైటీ ఏర్పాటు చేసిన నాటి నుండి సభ్యుల పూర్తి సహకారంతో నేటి వరకు పారదర్శకంగా నిర్వహణ జరుగుతుందని తెలిపారు.

వీర కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితమే మేడే

- మేడే జయప్రదం చేయాలి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

137 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో 18 పని గంటలను 8 గంటలకు తగ్గించాలని అక్కడి కార్మిక వర్గం వీరోచితంగా ఎన్నో పోరాటాలు, సమ్మెలు, అందులో అనేక మంది వీర కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితమే మేడే అని, మేడేను ఉమ్మడి ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో కార్మికులు ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్ళపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పని గంటలను తగ్గించాలనే పోరాటాల్లో ఎందరో కార్మికులు పాలకుల, యాజమాన్యాల దురాగతాలు, దౌర్జన్యాలు, పోలీస్ కాల్పులు, ఉరితీతలకు గురయ్యారని పేర్కొన్నారు. ఆనాటి చికాగో నగరాన అమరవీరులు చిందించిన రక్తానికి చిహ్నంగా ఎర్ర జెండాతో కమ్యూనిస్టు పార్టీ ఉద్భవించిందని వివరించారు.

ప్రయివేటీకరణ వలన మణుగూరుకు తీవ్ర నష్టం

- టెండర్ లేకుండా గుజరాత్ కంపెనీకి ఓసీ-2

నవతెలంగాణ-మణుగూరు

ఓసి టు ప్రైవేట్ కరిస్తే మణుగూరు ఏరియా తీవ్రంగా నష్టపోతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ అన్నారు. మే డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ మణుగూరు ఏరియా పీకే ఓసిలో గుజరాత్‌కు చెందిన కంపెనీ అయిన దుర్గా ప్రవేట్ కంపెనీకి టెండర్లు పిలవకుండా సర్ఫేస్ మైనర్ ప్రవేట్ డ్రిల్లును అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. ఆధునిక యంత్రాలనుకొని ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తే సింగరేణి లాభాలు వస్తాయి. ప్రైవేటుకరణ వల్ల సింగరేణి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. మణుగూరు సింగరేణి ఏరియా పూర్తిగా ప్రయివేట్ పరమైనట్టేనన్నారు. ఇప్పటికే ఓసి-4100శాతం ప్రైవేటైజేషన్ అయిందన్నారు. సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. ఐటీయూసీని గెలిపించినట్లయితే సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. మణుగూరు ఓసి కొండాపురం భూగర్భగని 90 శాతం ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నదని అన్నారు. అధికారులు కమిషనర్ కోసమే ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. టార్గెట్ రావడం లేదని సాకుతో వేల కోట్ల రూపాయలు లాభం వస్తున్న ఓసిటూను



ప్రైవేటీకరించేందుకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. ప్రైవేట్ కరణ వలన కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని, రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది అన్నారు. టీబీజీకేఎస్ ప్రైవేట్ కారణా విషయంలో ఊగిసలాడుతుందన్నారు. పోరాటం తీవ్రతరం చేసి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో ఉపరితల గనుల వలన అనేక గ్రామాలు భూములు కోల్పోయి ఉపాధి కోల్పోయి నివాస గృహాలు లేక నిర్వాహస్తులైనారు అన్నారు. శాశ్వత ఉద్యోగాలు రాక ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది అన్నారు.

దోపిడీ విముక్తికే మేడే

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఆనాటి యాజమానులు కార్మికులు చేత ఇరవై గంటలు శ్రమ చేయించుకుంటు ఉండేవారు. పసి పిల్లల చేత కూడ సరిగా గాలి వెలుతురు లేని ఇరుకు గదుల్లో వెట్టి చాకిరీ చేయించుకునేవారు. పని నుంచి పక్కకు జరిగిన, రెప్ప వాల్చిన ఆఖరుకు మోహం కడిగిన వీపు చిట్లేటట్టు కొరడా కొట్టి హించించే వారు. పనిగంటలు తగ్గింపు కొరకు, దోపిడీ పీడన నుంచి విముక్తి కోసం చికాగో నగరంలో కార్మికులు చిందించిన ఫలితమే మేడే. నాటి కార్మిక వర్గం త్యాగాలతో సాధించిన హక్కుల ను కొద్ది మంది బడా పెట్టుబడిదారుల కోసం కార్మిక చట్టాలను బలి పెట్టి కార్మిక కోడ్‌లను కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకువచ్చారు. మేడే స్ఫూర్తితో కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

సేవా రంగంలో శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ

నవతెలంగాణ-భద్రాచల రూరల్

కార్పెంటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఓపక్క పోరాటాలు చేస్తూనే మరోపక్క వారి సంక్షేమానికి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ దిగ్విజయంగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్ హెల్పర్ అండ్ సొసైటీ యూనియన్. కార్పెంటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు 1972లో స్థాపించిన ఈ సంఘం అనేక రకాల పోరాటాలు నిర్వహిస్తూ కార్పెంటర్లను ఐక్యం చేసి ఒక తాటిపై తీసుకురావడంలో విజయవంతమైందని చెప్పాలి. 1994లో కార్మికుల సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు ట్రేడ్ యూనియన్ సిఐటియుకి అనుబంధం అయిన శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ యూనియన్ ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించుకొని కొత్త కమిటీని ఎన్నుకోవటం ఆనవాయితీగా వస్తుంది. 2003లోనే భద్రాచలం పట్టణంలో మొదటి యూనియన్ ఆఫీసు నిర్మించుకొని 2004 నుండి వెల్ఫేర్ సొసైటీగా ఈ సంఘం మార్పులు చేసుకుంది. ప్రతి సంవత్సరం అనేక రకాల సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే కార్పెంటర్లపై జరుగుతున్న ఫారెస్ట్ అధికారుల దాడులకు వ్యతిరేకంగా అనేక రకాల పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించారు. ఈ సంఘ అభివృద్ధికి ప్రధానంగా సీనియర్ నాయకులు అనుగోజు నాగభూషణం, పెద్దపాటి కొండలరావు, మల్లాడ నరసింహారావు, బుద్ధోజు సత్యనారాయణ



వంటి అనుభవం కలిగిన నాయకులు సంఘాన్ని ఐక్యం చేయడంలో సఫలం అయ్యారు. కార్పెంటర్లు ఆర్థికంగా ఇబ్బంది పడ్డ సందర్భాలలో అనారోగ్యానికి గురైన సందర్భాలలో వారికి అండగా యూనియన్ నుంచి ఆర్థిక సహకారాన్ని అందిస్తూనే వారి సమస్య శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా ఈ సొసైటీ ఆధ్వర్యంలో కృషి చేయటం జరుగుతుంది. ఫారెస్ట్ అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా అప్పటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య, సిఐటియు నాయకులు ఎంపీ నర్సారెడ్డి కాపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయం ముందు జరిగిన శాంతియుత పోరాటంలో అప్పటి డిఎఫ్ఓ కార్పెంటర్లపై కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పిన ఎక్కడ తడలని విశ్వాసంతో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగించి విజయం సాధించారు. పోరాటాలే కాకుండా ప్రతి సంవత్సరం భద్రాచలం జరిగే శ్రీరామనవమికి సంఘమా ఆధ్వర్యంలో భద్రాచలం వచ్చే భక్తులకి పులిహార పానకం అందించడంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ప్రత్యేకించి కరోనా సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డ కార్పెంటర్ కుటుంబాలను ఆదుకునేందుకు ఆ కుటుంబాలకు నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం కూడా యూనియన్ నుంచి అందించడం ఒక ప్రత్యేకమైనదిగా చెప్పాలి. ఇప్పటికే ఆర్థిక మాన్యం ప్రభావంతో పనులు లేక ఇబ్బంది పడుతున్న కార్పెంటర్లకు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన సీలింగ్ వర్కర్లతో ప్రధానంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాక ప్రభుత్వ నుండి కూడా కార్పెంటర్లకు ఏ విధమైన సహాయ సహకార లేకపోవడం వల్ల వారి పరిస్థితి దయానింగంగా తయారవుతుందని చెప్పాలి. ఈనేపథ్యంలో సిఐటియుకి అనుబంధంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్ హెల్పర్ సొసైటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఉన్నటువంటి అనుకోజు మధుసూదనాచారి, కార్యదర్శి అప్పారి రాముతో పాటు సీనియర్ నాయకులు నరసింహ చారి, బుద్ధోజు శ్రీను, చాట్ల శ్రీనివాసరావుల నాయకత్వంలో కార్పెంటర్లకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వ కలప డిపో ద్వారానే రాయితీ కర్ర ఇవ్వాలని కార్పెంటర్ పిల్లలకు వైద్య విద్యకు ప్రభుత్వ సహకారం అందించాలని కార్పెంటర్ మిషన్లకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలని తదితర డిమాండ్లపై ఉద్యమాలు నిర్మించేందుకు రూపకల్పనను చేస్తున్నారు. పోరాటాలు చేస్తూనే సేవారంగంలో రాణిస్తున్న శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ హెల్పేర్ సొసైటీ యూనియన్ కార్మికుల ఐక్యతతో మరిన్ని ఉద్యమాలు నిర్మించాలని మేడే సందర్భంగా ఈ ప్రత్యేక కథనం

స్వయంకృషితో ఉన్నత శిఖరాలకు

- చిత్కారం నుండి ప్రశంసల వరకు
- పోటీ ప్రపంచంలో ఎదురీతలు
- పాటిబండ్ల నీరజ

నవతెలంగాణ-మణుగూరు



ఆడపిల్లల మనోభావాలను అర్థం చేసుకోలేని మనుషుల మధ్య నుండి ఎన్నో ఆర్థిక ఇబ్బందుల అనేక విమర్శల నుండి సొంత మనుషుల సహకారం రవ్వంతైన లేని పరిస్థితుల నుండి తనని తాను నమ్ముకుని విజయ పదం వైపు అడుగులు వేస్తున్న ఓ మహిళ కథ. ఆడపిల్లగా పుట్టినందుకు పుట్టింట్లో వివక్షతకు గురయ్యాను అమ్మమ్మ గారి ఇంట్లో తాత సూరపనేని రామారావు మేనమామ సూరపనేని జనార్ధన్ వామపక్ష భావజాలానికి ప్రభావతమై 10 మందికి సహాయం చేయాలనే గుణం. సమాజానికి మేలు చేయాలనే సంకల్పంతో ఇంటి ఆర్థిక పరిస్థితులను సరి చేసుకోవడం కోసం వ్యాపార రంగంలో అడుగు పెట్టిన మహిళ పాటిబండ్ల నీరజ మణుగూరు పట్టణంలో భువన స్వీట్స్ స్వగృహ ఫుడ్స్ వారి ఆధ్వర్యంలో హారిక మెస్, కర్రీ పాయింట్ క్యాటరింగ్‌లో రాణిస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ ప్రముఖుల ప్రశంసలు పొందుతూ బిజినెస్ నిర్వహిస్తున్న శ్రామిక మహిళ పాటిబండ్ల నీరజ భర్త చిట్టిబాబుకు వ్యాపారంలో నష్టం వచ్చినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించారు.

అనేక ఒడుదుడుకులను విమర్శలను ఎదుర్కొంటూ భర్త చనిపోయిన అనంతరం చిల్లి గవ్వ కూడా లేని పరిస్థితిలో మేనమామ వదిన సహాయంతో స్నేహితుల సహకారంతో వ్యాపారాన్ని ధైర్యంగా ముందుకు తీసుకెళ్లిన శ్రామిక మహిళ నీరజ తన కూతురిని చదివించుకుంటూ అప్పులన్నీ తీర్చుకుంటూ తన కూతురు ఉన్నత చదువుల కోసం అమెరికాకు పంపించగలిగిన మహిళ నీరజ. ఈ విజయానికి మొదటి అడుగుగా శారీస్ పై పెయింటింగ్ రోలింగ్ అమ్మడం చేస్తూ 2008లో ఒక మహిళకు ఉపాధి కల్పించి 2010లో అప్పడాలు, మినప, వడియాలు తయారు చేస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ వర్షాకాలం వచ్చే సరికి మహిళలకు ఉపాధి అవకాశాలు పోకుండా స్వగృహ ఫుడ్స్ చేస్తూ 2011లో భువన స్వీట్స్, స్వగృహ ఫుడ్స్ ప్రారంభించింది. 15 మందికి ఉపాధి కల్పించగలిగింది. వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతున్న సమయంలో హైదరాబాద్‌లోని విజేత సూపర్ మార్కెట్‌కి హెూం ఫుడ్స్ పంపించే స్థాయికి ఎదిగారు. ఈ సమయంలోభర్త వ్యాపారంలో నష్టం వచ్చి 2013లో హఠాత్ మరణానికి గురయ్యారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. ప్రత్యామ్నాయ మార్గాలు కోసం హారిక కర్రీ పాయింట్ క్యాటరింగ్ మొదలుపెట్టింది. ప్రత్యాన్మాయ మార్గాల కోసం 2014లో నుండి స్వీట్స్ కర్రీ పాయింట్ క్యాటరింగ్ హెూటల్ నిర్వహిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 25 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మణుగూరు ప్రజలకు కర్రీ పాయింట్ ఇంటి రుచులను పరిచయం చేశారు. లాక్ డౌన్ కాలంలో కార్మికులను ఆదుకుంటూ సమాజంలో నుండి కూడా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని దూసుకుపోతున్న శ్రామిక మహిళ పాటిబండ్ల నీరజ తనతో పాటు కార్మికులను కూడా పనులు భాగస్వామి చేస్తూ సమిష్టి కృషితో ఉన్నత స్థానానికి ఎదిగిన నీరజ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవ సందర్భంగా శ్రామిక మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

'మే' డే చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన తప్పదు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం మేడే చరిత్రను వక్రీకరిస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి విమర్శించారు. మేడే ప్రపంచ కార్మిక వర్గానికి ఐక్యత చూపిందని పేర్కొన్నారు. పోరాటాల చరిత్రను త్యాగాలను వక్రీకరించే పనిలో పడ్డ బీజేపీ అంతర్జాతీయ కార్మిక పోరాటాలను భారతదేశ కార్మిక ఉద్యమాన్ని సైతం వక్రీకరిస్తుందని ఈ వక్రీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గంలో చైతన్యం కలిగించాలని సిఐటియు భావిస్తుందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే మేడే విశిష్టతను అమరవీరుల త్యాగాలను అన్ని స్థాయిల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 8 గంటల పని సాధన కోసం పని కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం శ్రామిక మహిళల శ్రమ గుర్తింపు కోసం సాగిన పోరాటాలకు మేడే ఒక ప్రతీకని మేడే నిరంతర పోరాట స్రవంతి లాగా నేటికీ ప్రపంచ దేశాల్లో శ్రామికులను వివిధ రంగాల కష్టజీవులను ఐక్యం చేయటానికి పునాదిగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బీజేపీ మనువాద సిద్ధాంతం వర్గ పోరాటాలకు కార్మిక వర్గా ఐక్యతకు వ్యతిరేకమైనదని అందుకని మేడేకి వ్యతిరేకంగా బిజెపి పనిగట్టుకుని ప్రచారం చేస్తుందని సిఐటియు తెలిపింది. కులం, మతం ప్రాంతాలవారీగా కార్మిక వర్గాన్ని చేర్చడం ద్వారా పెట్టుబడిదారులకు పాలకవర్గానికి లాభాలు చేకూర్చటమే మనువాద సిద్ధాంతం లక్ష్యం అని అందుకు అనుగుణంగానే నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేసిందని సిఐటియు తెలిపింది. శ్రమ దోపిడీనేని పని గంటలను పెంచుకునేందుకు వీలుగా లేబర్ కోడులను తీసుకొచ్చిందని సిఐటియు పేర్కొన్నది. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా కార్పొరేట్ బహుళజాతి సంస్థల ఆదిపక్షంలోకి భారత కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం నెట్టివేస్తున్నది. ప్రభుత్వ రంగం లేకపోతే కార్మికులకు వేతన భద్రత పని భద్రత పని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పన వంటి ప్రాథమికమైన హక్కులు కోల్పోతారని సిఐటియు తెలిపింది. కార్మికులకు ఉన్న అన్ని హక్కులను రద్దు చేయడం ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చటం కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానంగా మారింది. దేశంలో అత్యధికమంది శ్రామిక మహిళలు ప్రభుత్వ స్కీముల్లో పథకాలలో పని చేస్తున్నారని అటువంటి శ్రామిక మహిళలకు ఉద్యోగ భద్రత వేతన భద్రత పని కేంద్రాల్లో సౌకర్యాలు లేమి తదితర సమస్యలతో సతమతమవుతున్నారు. శ్రామిక మహిళల పైన లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. ఆర్థిక దోపిడీ సాంఘిక దోపిడీ తీవ్రతరమవుతున్న నేటి తరుణంలో కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి మేడే స్ఫూర్తితో మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గ ఐక్యత కోసం శ్రమ శ్రమకృతిని ప్రతిబింబించే విధంగా సంఘటిత పోరాటాలు నిర్వహించడమే నేటి మేడే కర్తవ్యంగా సిఐటియు భావిస్తుంది. అందుకు అనుగుణంగా జిల్లాలో సంఘాలను సమాయత్తం చేయటం పోరాటాలకు రూపకల్పన చేయటం సిఐటియు కీలకమైన కర్తవ్యంగా భావిస్తుంది. ఈ పోరాటాలన్నింటిలో కార్మిక వర్గం సంఘాలకు రంగాలకు అతీతంగా భాగస్వాములు కావాలని సిఐటియు పిలుపునిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ విధానాలను ప్రతికటించి ఐక్యతను సాధించడమే సిఐటియు లక్ష్యంగా జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి పేర్కొన్నారు. 137వ మేడే సందర్భంగా జిల్లాలోని కార్మిక వర్గానికి విప్లవ శుభాకాంక్షలు తెలియజేశారు.




టీబీజీకేఎస్ నేత రంగనాథ్‌కు శ్రమశక్తి అవార్డ్

సమస్యలు, సౌకర్యాలు కల్పించడంలో కృషి

నవతెలంగాణ-ఇల్లందు

కార్మిక దినోత్సవం మే డే సందర్భగా తెలంగాణ ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక మైన శ్రమ శక్తి అవార్డ్‌కు ఇల్లందు టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ ఎస్.రంగనాథ్ ఎంపిక అయ్యారు. మే ఒకటిన రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మేడే ఉత్సవాలలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఈ అవార్డ్ అందించనున్నారు. రంగానాధ్ వివిధ హెూదాలలో 35 సంవత్సరాలుగా కార్మికరంగంలో సేవలను అందిస్తున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో వారికి సౌకర్యాలు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఇల్లందులో టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ, వేలంపాటలకు వ్యతిరేకంగా కార్మికులను కదిలించి నిరసనలు, ఆందోళ నలు, సమ్మెను చేయించడంలో అంగనాధ్ ముఖ్య భూమిక వహించారు.



సమస్యలు, సౌకర్యాలు కల్పించడంలో కృషి

కార్మికులకు 3 షిఫ్ట్‌ల్లో బస్ సౌకర్యం కల్పించారు. డిపెండెంట్స్‌ను డిప్యూటేషన్ మీద ఇక్కడే పనిచేసే విధంగా చోరువ తీసుకోవడం, వర్క్ షాప్, ఎస్అండ్ పీసీ కార్మికుల సౌకర్యార్థం వారికి మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటు చేయించారు. కౌన్సిలింగ్ ద్వారా కార్మికులకు క్వార్టర్స్ ఇప్పించడం, చెక్ పోస్ట్‌లో ఏసీ సౌకర్యం, ఆఫీస్ స్టాఫ్, గార్డ్స్‌కు ఫర్నీచర్ సౌకర్యం కార్మిక వాడలలో నీటి ఎద్దడిని తగ్గించటానికి మిషన్ భగీరథ అనుసందానం కృషి చేశారు. ఇలా అనేక సమస్యల పరిష్కారం కోసం రంగనాథ్ చూపిన చొరువ కారణంగా వారికి ఈ అవకాశం దక్కింది. రంగనాథ్ ఈ అవార్డ్ రావడం పట్ల ఇల్లందు కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు హరిప్రియ హరీసింగ్ నాయక్, టిబిజికెఎస్ గౌరవ అధయక్షురాలు కల్వకుంట్ల కవిత, అధ్యక్షులు వెంకట్రావు ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ధన్యవాదాలు తెలిపారు.



హక్కుల రక్షణకు పోరాటాలే మార్గం

నవతెలంగాణ-ఇల్లందు

కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలే మార్గమని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు తోడేటినాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. 137వ మేడేను వాడవాడనా ఘనంగా నిర్వహించాలని ఆదివారం ఇల్లెందు సిఎస్పి రైల్వే గేటు వద్ద కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులతో, ముకుందపురం క్యాం సెంటర్లో హమాలీ కార్మికులతో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోడీ సర్కార్ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లందర్నీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు, నాయకులు తొండల సర్వయ్య, మోరే వెంకటేశ్వర్లు, పి.లక్ష్మణ్ విజయ్, చిరంజీవి, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ జూనియర్ కార్యదర్శులు సమ్మెకు సిఐటియు మద్దతు

పెనుబల్లి : గత మూడు రోజుల నుండి పెనుబల్లి మండల కేంద్రంలో జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చలమల విఠల్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, నాయకులు రాజనేని మంగమ్మ, నాగమణి, కండే సత్యం పాల్గొన్నారు.









మే డేస్ఫూర్తితో కార్మిక వర్గాన్ని ఐక్యం చేద్దాం

- సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద

నవతెలంగాణ-కొత్తగూడెం

మే డేస్ఫూర్తితో కార్మిక వర్గాన్ని ఐక్యం చేద్దామని, పెట్టుబడిదారీ విధానాన్ని అర్థం చేయటానికి అనేక పోరాటాలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కోవాల్సి అవసరం ఎంతైనా ఉందని సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షంలు తెలిపారు...నవతెలంగాణతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి దారి వ్యవస్థ సంక్షోభం నుండి బయటపడటానికి కార్మిక వర్గంపై దోపిడీ పెంచటం ద్వారా మాత్రమే ఆ సంక్షోభం నుండి బయటపడటానికి పెద్ద ఎత్తున దాడి చేస్తున్నదని, దీనిని తిప్ప కొట్టడానికి కార్మిక వర్గం కూడా ప్రపంచ వ్యాపిపితంగా పెట్టుబడిదారీ విధానాన్ని అర్థం చేయటానికి అనేక పోరాటాలు చేస్తున్నదని, అందులో భాగంగానే భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం, మతోన్మాదం పేరుతో దేశ ప్రజల సంపదను కారు చౌకగా పెట్టుబడిదారుల వశం చేస్తున్న నేటి కేంద్ర ప్రభుత్వం విధానాలను తిప్పుకొట్టేందుకు శ్రామికులు, కర్షకులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సమీకృతమవు తున్నటువంటి పరిస్థితులు కూడా ఈ మే డే సందర్భంగా మనం గమనంలో ఉంచుకొని కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడం ద్వారానే ఈ దోపిడీ విధానాన్ని అంతమొందించేందుకు మేడే స్ఫూర్తితో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని మంద నరసింహారావు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకొనుటకు మరింత హక్కులను నిలబెట్టుకొనుటకు పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సిన అవసరంఉందని మంద నరసింహారావు పేర్కొన్నారు.

సిబ్బందిని పెంచి...ప్రజలకు సేవలందిచాలి

నవతెలంగాణ-కొత్తగూడెంటౌన్



ప్రభుత్వ అసుపత్రులలో ప్రభుత్వం సిబ్బందిని పెంచి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పాల్వంచ అసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ సత్తెనపల్లి లక్ష్మీ అన్నారు. మేడే సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. శ్రామిక వర్గానికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనేక మంది నర్సింగ్ చేసిన విద్యార్థులకు ఉపాధిలేక, చదివిన చదువుకుసరైన న్యాయం చేయలేక ఇబ్బంది కరంగా ఇరత ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. నర్సింగ్ చదువుకున్న అలాంటివారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు.





